క్లుప్తంగా

టెన్త్ హిందీ పరీక్షకు 55 మంది గైర్హాజరు

నూజివీడు: డివిజన్‌లో గురువారం నిర్వహించిన పదో తరగతి హిందీ పరీక్షకు 40 మంది విద్యార్థులు గైర్హాజరయ్యారు. డివిజన్ వ్యాప్తంగా 15 పరీక్ష కేంద్రాల్లో 3,256 మందికి 3,216 మంది హాజరయ్యారు. పరీక్ష కేంద్రాల వద్ద 144వ సెక్షన్ అమలు చేశారు.

15 మంది గైర్హాజరు

విస్సన్నపేట: పదో తరగతి పబ్లిక్ పరీక్షలకు 15 మంది విద్యార్థులు గైర్హాజరయ్యారని ఎంఈఓ చదల రామకృష్ణ తెలిపారు. స్థానిక ఐదు పరీక్ష కేంద్రాల్లో గురువారం నిర్వహించిన హిందీ పరీక్షకు 1,023 మందికి 1,008 మంది విద్యార్థులు హాజరయ్యారు.

పరీక్ష కేంద్రాల తనిఖీ

తోటమూల(గంపలగూడెం): విద్యార్థులకు మెరుగైన విద్య అందించేందుకు ఉపాధ్యాయులు కృషి చేయాలని డైరెక్టర్ ఆఫ్ స్కూల్ ఎడ్యుకేషన్(సిమ్) డైరెక్టర్, మోడల్ స్కూల్ డైరెక్టర్ మస్తానయ్య తెలిపారు. గంపలగూడెం మండలంలోని పదో తరగతి పరీక్షలు నిర్వహిస్తున్న ఐదు పరీక్ష కేంద్రాలను తనిఖీ చేసి, టీచర్లకు పలు సూచలను చేశారు. కేజీబీవీలో సిబ్బంది మస్తానయ్యను సన్మానించారు. జిల్లా ఏఎంఓ సురేష్, ఎంఈఓ బి.సోమశేఖర్ నాయక్, కేజీబీవీ ప్రత్యేక అధికారి ఎం.వెంటకలక్ష్మి, మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ శైలజ పాల్గొన్నారు.

విద్యార్థులకు మజ్జిగ పంపిణీ

తిరువూరు: తిరువూరులోని పదో తరగతి పరీక్ష కేంద్రాల వద్ద విద్యార్థులకు సత్యసాయి సేవా సమితి నిర్వాహకులు గురువారం మజ్జిగ పంపిణీ చేశారు. సేవాసమితి కన్వీనర్ దామెర ప్రభాకర రావు ఆధ్వర్యంలోజెడ్పీ బాలికల ఉన్నత పాఠశాల వద్ద మజ్జిగ అందజేశారు.

ఉద్యోగాలు పొందిన అభ్యర్థులకు అభినందన

తిరువూరు: ఇటీవల రాష్ట్రప్రభుత్వం నిర్వహించిన పలు పోటీ పరీక్షల్లో విజయం సాధించి ఉద్యోగాలు పొందిన యువతీ యువకులను తిరువూరు గ్రేడ్-1 శాఖా గ్రంథాలయంలో గురువారం సన్మానించారు. కృష్ణాజిల్లా గ్రంథాలయ సంస్థ అందజేసిన పోటీ పరీక్షల మెటీరియల్‌ను వినియోగించుకుని రాష్ట్ర హైకోర్టులో, దక్షిణ మధ్య రైల్వేలో ఉద్యోగాలు పొందిన కవిత, రియాజ్, ప్రతాప్‌కుమార్, అంజిబాబులను గ్రంథాలయాధికారి కొరివి పద్మావతి, సిబ్బంది సత్కరించారు.

కల్యాణం.. కమనీయం

నెమలి(గంపలగూడెం): నెమలి శ్రీ వేణుగోపాల స్వామి ఆలయంలో పౌర్ణమి సందర్భంగా స్వామి మాస కల్యాణం గురువారం నిర్వహించారు. ఆలయ ప్రధాన అర్చకులు తిరునగరి గోపాలచార్యులు, అర్చక బృందంచే రుక్మిణి, సత్యభామ, సమేత శ్రీ వేణుగోపాలస్వామి కల్యాణాన్ని శాస్త్రోక్తంగా జరిపారు. ఎనిమిది మంది దంపతులు పీటలపై కూర్చొని కన్యాదానం చేశారు. ఆలయ పాలకవర్గ సభ్యులు నూకల నాగలక్ష్మణరావు, సంకా రాధాకృష్ణ, భక్తులు పాల్గొన్నారు.

నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం

భవానీపురం(విజయవాడపశ్చిమ): గొల్లపూడి సెక్షన్ పరిధిలోని 11 కేవీ సాయిపురం కాలనీ ఫీడర్ లైన్ల మరమ్మతుల్లో భాగంగా దిగువ పేర్కొన్న ప్రాంతాల్లో విద్యుత్ సరఫరాకు అంతరాయం కలుగుతుందని ఏపీసీపీడీసీఎల్ కార్యనిర్వాహక ఇంజినీర్ బీవీ సుధాకర్ ఒక ప్రకటనలో తెలిపారు. శుక్రవారం ఉదయం 8 నుంచి 10 గంటల వరకు ఎల్‌ఐసీ కాలనీ, గవర్నమెంట్ ఆఫీసుల ఏరియా, వన్ సెంటర్ ఏరియా వరకు విద్యుత్ సరఫరా నిలిపి వేస్తామన్నారు. వినియోగదారులు సహకరించాలని కోరారు.

అంతర్జాతీయ ఆరోగ్య దినోత్సవం

కొండపల్లి(ఇబ్రహీంపట్నం): కొండపల్లి క్రాంతి హైస్కూల్‌లో అంతర్జాతీయ ఆరోగ్య దినోత్సవాన్ని గురువారం నిర్వహించారు. 9వ తరగతి విద్యార్థినులు ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులకు బీపీ, మధుమేహ పరీక్షలు చేశారు. హెచ్చుతగ్గులు ఉన్న వారికి ఒకసారి డాక్టర్‌ను సంప్రదించి మెరుగైన వైద్యం పొంది వారి సలహాలు పాటించాలన్నారు. కరస్పాండెంటవి.మురళీమోహన్, మాజీ సర్పంచ్ అమ్మాజీ పాల్గొన్నారు.

ట్రాక్టర్ బోల్తా.. డ్రైవర్ మృతి

కొణిజెర్ల(గంపలగూడెం): ఎన్ఎస్పీ కాలువపై వెళుతుండగా ట్రాక్టర్ అదుపుతప్పి బోల్తాపడగా డ్రైవర్ ఇలవరపు రవి(28) మృతి చెందిన సంఘటన గంపలగూడెం మండలం కొణిజెర్లలో గురువారం చోటు చేసుకుంది. ఎస్‌ఐ వి.సతీష్ తెలిపిన సమాచారం మేరకు రవి పొలంలో పనికి ట్రాక్టర్ వేసుకుని వెళుతుండగా మార్గమధ్యంలో ఎన్ఎస్పీ కాలువ వద్ద అదుపు తప్పి పల్టీ కొట్టింది. ట్రాక్టర్ రవి మీద పడడంతో అక్కడికక్కడే మృతి చెందాడు. మృతుడికి భార్య, ఒక సంతానం కలరు. భార్య కృష్ణవేణి ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి విచారిస్తున్నట్లు ఎస్‌ఐ చెప్పారు.

పాల సరఫరా పెంచాలి

ఉటుకూరు(గంపలగూడెం): జగనన్న పాల వెల్లువ కేంద్రాలకు పాల సరఫరా పెరిగేలా సిబ్బంది కృషి చేయాలని ఎంపీడీఓ వై.పిచ్చిరెడ్డి తెలిపారు. మండలంలోని పెనుగొలను, ఉటుకూరుల్లో జగనన్న పాల వెల్లువపై గురువారం సమీక్ష సమావేశం నిర్వహించారు. రాష్ట్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న జగనన్న పాల వెల్లువ కేంద్రాల్లో మహిళా పాడి రైతులకు కల్పించే సౌకర్యాలను వివరించి ప్రతి పాడి రైతు చేత కేంద్రాలకు పాలు పోయించాలన్నారు. తద్వారా పాల సేకరణ పెరిగేలా సచివాలయ సిబ్బంది, వలంటీర్లు కృషి చేయాలన్నారు.

అందరికీ ఆరోగ్యం.. ప్రభుత్వ ధ్యేయం

- ఎమ్మెల్యేలు
- అట్టహాసంగా

ఫ్యామిలీ డాక్టర్ కార్యక్రమం ప్రారంభం



తిరువూరు మండలం అంజనేయపురంలో వైద్య పరీక్షలు చేయించుకుంటున్న ఎమ్మెల్యే రక్షణనిధి



చెవుటూరులో ఫ్యామిలీ డాక్టర్ కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే వసంత, నాయకులు

అంజనేయపురం(తిరువూరు): పైసా ఖర్చు లేకుండా ఉచిత ఆరోగ్య సేవలందించడానికే రాష్ట్ర ప్రభుత్వం ఫ్యామిలీ డాక్టర్ కార్యక్రమం ప్రవేశపెట్టిందని తిరువూరు ఎమ్మెల్యే కొక్కిలిగడ్డ రక్షణనిధి అన్నారు. మండల పరిధిలోని చౌటపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం అంజనేయపురంలో ఫ్యామిలీ డాక్టర్ వైద్య విధానం కార్యక్రమాన్ని గురువారం ఆయన ప్రారంభించారు. దీర్ఘకాలిక వ్యాధుల బారిన పడినవారు, లేవలేని వృద్ధులు, దివ్యాంగులకు ఇంటివద్దకే వైద్యసేవలందించడానికి ఫ్యామిలీ డాక్టర్ కార్యక్రమం ఎంతో ప్రయోజనకరంగా ఉంటుందన్నారు. ఎన్టీఆర్ జిల్లా వైద్యారోగ్య శాఖ ప్రోగ్రామింగ్ అధికారి మాధవి, ఎంపీపీ గద్దల భారతి, జెడ్పీటీసీ సభ్యుడు రామచంద్రారెడ్డి, సర్పంచ్ మామిడి కుటుంబరావు, ప్రజాప్రతినిధులు, వైద్యాధికారులు పాల్గొన్నారు.

పేదల కోసమే 'ఫ్యామిలీ డాక్టర్'

జి.కొండూరు: ప్రజల వద్దకే ప్రభుత్వ పాలన అందిస్తున్న రాష్ట్ర ప్రభుత్వం, ప్రజల వద్దకే వైద్య సేవలు అందించడమే లక్ష్యంగా ఫ్యామిలీ డాక్టర్ విధానాన్ని అమలు చేస్తోందని ఎమ్మెల్యే వసంత వెంకటకృష్ణప్రసాద్ అన్నారు. మండల పరిధి చెవుటూరు గ్రామంలో ఫ్యామిలీ డాక్టర్ కాన్సెప్ట్ కార్యక్రమాన్ని ఎమ్మెల్యే గురువారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. గ్రామ స్వరాజ్యం సాధన దిశగా అడుగులేస్తున్న రాష్ట్ర ప్రభుత్వం, ఈ ఫ్యామిలీ డాక్టర్ కాన్సెప్ట్‌తో దేశంలోనే అన్ని రాష్ట్రాలకు ఆదర్శంగా నిలుస్తుందని తెలిపారు. కార్యక్రమంలో భాగంగా మండల వైద్యాధికారి ప్రతి గ్రామానికి వచ్చి ప్రజల ఆరోగ్య పరిస్థితుల్లో మార్పులకు ప్రాథమిక దశలోనే చికిత్స అందిస్తారన్నారు. ప్రభుత్వం అందిస్తున్న ఈ ఉచిత వైద్య సేవలను ప్రజలు సద్వినియోగ పరుచుకోవాలని సూచించారు. కార్యక్రమంలో వైద్యాధికారులు, ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

ప్రతి ఇంటికీ వైద్యం ప్రభుత్వ లక్ష్యం



చిన్న ఆగిరిపల్లిలో ఫ్యామిలీ డాక్టర్ కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే ప్రతాప్ అప్పారావు

ఆగిరిపల్లి: ప్రతి ఇంటికి ఉచితంగా వైద్యం అందించడమే ప్రభుత్వ లక్ష్యమని ఎమ్మెల్యే మేకా వెంకట ప్రతాప్ అన్నారు. మండలంలోని చిన్న ఆగిరిపల్లిలో వైఎస్సార్ విలేజ్ హెల్త్ క్లినిక్‌లో ఫ్యామిలీ డాక్టర్ కార్యక్రమాన్ని ఎమ్మెల్యే ప్రతాప్ అప్పారావు గురువారం ప్రారంభించారు. ప్రతి విలేజ్ క్లినిక్‌లో 14 రకాల పరీక్షలు, 105 రకాల మందులు అందుబాటులో ఉంటాయన్నారు. ఇక్కడ పరీక్షించిన రోగులను అవసరమైతే ఆరోగ్యశ్రీ ఆసుపత్రులకు రిఫర్ చేస్తారని తెలిపారు. అనంతరం ఫ్యామిలీ డాక్టర్ కార్యక్రమాన్ని, మండలానికి కేటాయించిన మరో 104 వాహనాన్ని ఎమ్మెల్యే ప్రారంభించారు. కార్యక్రమంలో ఎంపీపీ అనూషా ఇసాక్, జెడ్పీటీసీ వీరబాబు, వైఎస్సార్ సీపీ మండల పల్లగాని నరసింహారావు, సర్పంచ్ రమాదేవి జమదగ్ని, ఆగిరిపల్లి పీహెచ్‌సీ వైద్యాధికారి జగన్‌మోహనరావు, ఎంపీడీఓ వాణి, తహసీల్దార్ ఉదయ్‌భాస్కరరావు, పల్లె రవీంద్రరెడ్డి, విలేక్ క్లినిక్ సిబ్బంది, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

పేదల ఇంటి ముంగిటకే వైద్య సేవలు

కీర్తిరాయునిగూడెం(మైలవరం): పేదల ఇంటి ముంగిటకే వైద్య సేవలు అందిస్తున్న తొలి ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అని ఎంపీపీ ఇస్లావత్ ప్రసన్నరాణిస్వామి తెలిపారు. మైలవరం మండలం కీర్తిరాయునిగూడెం హెల్త్ అండ్ వెల్‌నెస్ సెంటర్‌లో ముఖ్యమంత్రి జగన్ ప్రవేశ పెట్టిన ఫ్యామిలీ ఫిజిషియన్ కాన్సెప్ట్ నూతన కార్యక్రమాన్ని ఎంపీపీ ఇస్లావత్ ప్రసన్నరాణిస్వామి గురువారం ప్రారంభించారు. గతేడాది అక్టోబర్ 21 నుంచి రాష్ట్ర వ్యాప్తంగా మొదలైన ట్రయల్ రన్ విజయవంతం కావడంతో పూర్తి స్థాయిలో అమలు చేస్తున్నారన్నారు. వైఎస్సార్ రైతు విభాగం ఎన్టీఆర్ జిల్లా అధ్యక్షుడు జొన్నలగడ్డ గంగాధరరావు, ఏఎంసీ చైర్మన్ అప్పిడి సత్యనారాయణరెడ్డి, జెడ్పీటీసీ తిరుపతిరావు, చంద్రాల సొసైటీ చైర్మన్ మల్లేశ్వరరావు, ఎంపీటీసీ భూక్యా వరాలు, సర్పంచ్‌లు బి.శోభనాద్రి, సాంబశివరావు, శ్రీనివాసరావు, మెడికల్ ఆఫీసర్లు ఆర్.నరేష్, ప్రియాంక, డాక్టర్ యోచన, ఆస్పత్రి అభివృద్ధి చైర్మన్ ఆజాద్, ఆరోగ్య, 104, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

మెరుగైన ఆరోగ్య సంరక్షణే లక్ష్యం

రెడ్డిగూడెం: మండల పరిధిలోని కూనపరాజుపర్వ గ్రామంలో ఫ్యామిలీ డాక్టర్ కాన్సెప్ట్ కార్యక్రమాన్ని జెడ్పీటీసీ సభ్యుడు పాలంకి విజయభాస్కరరెడ్డి గురువారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రజలు, ప్రభుత్వ వైద్యుల మధ్య అనుబంధాన్ని బలపరచడం ద్వారా మెరుగైన వైద్యం సంరక్షణపై సీఎం వైఎస్ జగన్ ప్రభుత్వం దృష్టి సారించిందన్నారు. సర్పంచ్ మాతంగి వెంకటేశ్వరరావు, తోటకూర రవిబాబు, రామెళ్ల బాబురావు, పాకాలపాటి ప్రసాద్, పూల కోటేశ్వరరావు, కొండపల్లి సురేష్, మేడూరు వెంకటనరసయ్య, ఎస్.శ్రీనివాసరావు, గురిజాల వెంకటేశ్వరరావు, పీహెచ్‌సీ వైద్యులు సందేష్, నాగేశ్వరరావు, ఏఎన్ఎం సిబ్బంది, ఆశ వర్కర్స్ పాల్గొన్నారు.

ప్రతి గడపకు ఉచిత వైద్య సదుపాయం

గుంటుపల్లి(ఇబ్రహీంపట్నం): ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఫ్యామిలీ ఫిజీషియన్ కార్యక్రమంతో ప్రతి గడపకు ఉచిత వైద్య సదుపాయం అందుతుందని ఎంపీపీ పాలడుగు జోత్స్న అన్నారు. గుంటుపల్లిలో ఫ్యామిలీ ఫిజీషియన్ కాన్సెప్ట్ కార్యక్రమాన్ని ఆమె గురువారం ప్రారంభించారు. పీహెచ్‌సీ డాక్టర్ సుధాప్రసూజ మాట్లాడుతూ.. 104 వాహనం ద్వారా ప్రతి గ్రామానికి వైద్యులు వచ్చి ఆరోగ్య పరీక్షలు చేస్తారని తెలిపారు. ఎంపీడీఓ రామకృష్ణనాయక్, సర్పంచ్ భుక్యా కవిత, పాలడుగు దుర్గాప్రసాద్ పాల్గొన్నారు.

ఫ్యామిలీ డాక్టర్ కార్యక్రమం ఎంతో ఉపయోగకరం

కొండపర్వ (విస్సన్నపేట): ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి ప్రవేశపెట్టిన ఫ్యామిలీ డాక్టర్ కార్యక్రమం గ్రామీణ ప్రాంతాల్లో ప్రజలకు ఎంతో ఉపయోగంగా ఉంటుందని జెడ్పీటీసీ సభ్యుడు భీమిరెడ్డి లోకేశ్వరరెడ్డి అన్నారు. మండలంలోని కొండపర్వ గ్రామంలో ఫ్యామిలీ డాక్టర్ కార్యక్రమాన్ని ఎంపీపీ పిల్లి మెర్సీవనజాక్షితో కలిసి ప్రారంభించారు. మండల వైద్యాధికారి విజయలక్ష్మి, సర్పంచ్ జి.రమేష్ బాబు, కెడీసీసీబీ డైరెక్టర్ భూక్యా రాణి, గృహ సారథుల మండల కన్వీనర్ అనుమోలు శివబాజీ, వైఎస్సార్ సీపీ పట్టణ అధ్యక్షుడు నెక్కళపు కుటుంబరావు, పిల్లి రాజేష్ పాల్గొన్నారు.

ఆరోగ్య వరప్రసాదిని 'ఫ్యామిలీ డాక్టర్'

ముసునూరు: పేదల ఆరోగ్య వరప్రసాదిని ఫ్యామిలీ డాక్టర్ కార్యక్రమమని జెడ్పీటీసీ సభ్యుడు వరికూటి ప్రతాప్, ఎంపీపీ ఆర్.కృష్ణకుమారి పేర్కొన్నారు. మండలంలోని గోపవరం గ్రామంలో వైద్యాధికారులు కిరణ్‌కుమార్, ప్రతాప్‌ల ఆధ్వర్యంలో సర్పంచ్ కరంచర్ల వాణి అధ్యక్షతన ఫ్యామిలీ డాక్టర్ కార్యక్రమాన్ని గురువారం ప్రారంభించారు. వైస్ ఎంపీపీలు రాజానాయన, గంగాధర్, సొసైటీ అధ్యక్షుడు గోపాలకృష్ణ, ఉప సర్పంచ్ లక్ష్మయ్య, ఎంపీటీసీ సభ్యులు ఖాలీషా మస్తాన్ వలి, వెంకమ్మ, ఈఓపీఆర్డీ సత్యనారాయణ, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

'జగనన్నే మా భవిష్యత్‌'ను విజయవంతం చేద్దాం



మాట్లాడుతున్న ఎమ్మెల్యే మేకా ప్రతాప్ అప్పారావు



మాట్లాడుతున్న ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాద్

నూజివీడు: అధికారంలోకి వచ్చిన నాలుగేళ్లలో రాష్ట్ర ప్రభుత్వం అమలు చేసిన సంక్షేమ పథకాలు, అభివృద్ధి పనులను ఇంటింటికీ తీసుకెళ్లి ప్రజలను చైతన్యపరచడమే జగనన్నే మా భవిష్యత్ కార్యక్రమం ముఖ్య లక్ష్యమని ఎమ్మెల్యే మేకా వెంకట ప్రతాప్ అప్పారావు అన్నారు. ఎమ్మెల్యే స్థానిక కార్యాలయంలో గురువారం నియోజకవర్గంలోని గృహసారథులు, సచివాలయ కన్వీనర్లు, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, ఎంపీపీలు, జెడ్పీటీసీలకు జగనన్నే మా భవిష్యత్ కార్యక్రమ నిర్వహణపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. నూజివీడు ప్రాంతాన్ని రాజధాని అని శాసనసభలో ప్రకటించి, ఆ తరువాత తుళ్లూరులో రాజధానిని పెట్టి నూజివీడుకు తీరని అన్యాయం చేసిన టీడీపీ అధినేత చంద్రబాబు ఈనెల 12న నూజివీడు వచ్చి చేసేదేమీ లేదని, ఉకదంపుడు ఉపన్యాసాలు తప్ప అన్ని ఎమ్మెల్యే ప్రతాప్ ధ్వజమెత్తారు.

అధికారంలో ఉండగా ట్రిపుల్ ఐటీకి మూడుసార్లు వచ్చి మూడు మొక్కలు నాటి వెళ్లారే తప్ప నూజివీడుకు చంద్రబాబు చేసింది శూన్యమన్నారు. కార్యక్రమంలో రాష్ట్ర కో ఆపరేటివ్ యూనియన్ లిమిటెడ్ చైర్మన్ దేశిరెడ్డి రాఘవరెడ్డి, పిళ్లా చరణ్, మున్సిపల్ వైస్ చైర్మన్ పగడాల సత్యనారాయణ, జెడ్పీటీసీ వరికూటి ప్రతాప్, జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ గుడిమళ్ల కృష్ణంరాజు, శీలం రాము, మూల్పూరి నాని, నందూరి భాస్కరశర్మ ప్రసంగించారు. ప్రజాప్రతినిధులు కలగర వెంకటేశ్వరరావు, చెలికాని అనూష, పిన్నిబోయిన వీరబాబు, రామిశెట్టి మురళీకృష్ణ, మద్దిరాల కోటమ్మ, పలగాని నరసింహారావు, వైస్ ఎంపీపీ కోటగిరి రాజానాయణ, ఎంపీటీసీలు, సర్పంచ్‌లు పాల్గొన్నారు.

నేటి నుంచి 'జగనన్నే మా భవిష్యత్'

భవానీపురం(విజయవాడపశ్చిమ): వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ద్వారా నేరుగా ప్రజలతో మమేకమయ్యే బృహత్తర కార్యక్రమమే 'జగనన్నే మా భవిష్యత్' అని మైలవరం ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాద్ పేర్కొన్నారు. గొల్లపూడిలోని దత్త కల్యాణమండపంలో గురువారం ఇబ్రహీంపట్నం మండల పరిధిలోని వాలంటీర్లు, సచివాలయ కన్వీనర్లు, గృహ సారథులకు నిర్వహించిన శిక్షణ కార్యక్రమంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. శుక్రవారం నుంచి ఈ నెల 20వ తేదీ వరకు కార్యక్రమం నిర్వహించాలన్నారు. జెడ్పీ వైస్ చైర్‌పర్సన్ గరికపాటి శ్రీదేవి, ఎంపీపీ పాలడుగు జ్యోత్స్న, వైస్ ఎంపీపీ బాణావతు నాగబాలమ్మ, నిడుముక్కల శివశంకర్, బొంతా సాంబశివరావు, కోసూరి వెంకటేష్, సర్పంచులు, ఎంపీటీసీలు పాల్గొన్నారు.

అర్హులందరికీ ప్రభుత్వ పథకాల అమలు



లోపూడిలో పథకాలను వివరిస్తున్న ఎమ్మెల్యే మేకా వెంకట ప్రతాప్ అప్పారావు తదితరులు

మైలవరం: అర్హులందరికీ సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నామని మైలవరం ఎమ్మెల్యే వసంత వెంకట కృష్ణప్రసాద్ తెలిపారు. మైలవరం సచివాలయం -4 పరిధిలోని వడ్డెర బజారు, శివాజీ వీధిలో వైఎస్సార్ సీపీ ఆధ్వర్యంలో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం గురువారం జరిగింది. ఎమ్మెల్యే ఇంటింటికీ తిరిగి ప్రజలకు ముఖ్యమంత్రి జగన్ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు వివరించారు. ముఖ్యమంత్రి జగన్ నేతృత్వంలో సమసమాజ స్థాపనకు ఈ ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

పేదల ఇంట పథకాల పంటే ధ్యేయం

ముసునూరు: పేదల ఇంట పథకాల పంట పండించడమే ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రధాన ధ్యేయమని ఎమ్మెల్యే మేకా వెంకట ప్రతాప్ అప్పారావు పేర్కొన్నారు. మండలంలోని లోపూడి గ్రామంలో గురువారం సాయంత్రం నిర్వహించిన గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో నేతలతో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా అధికారులు, ప్రజాప్రతినిధులు, నేతలు, కార్యకర్తలతో కలిసి ఇంటింటికీ వెళ్లి పథకాల లబ్ధిని వివరించారు. జగనన్నను మళ్లీ సీఎంను చేయాలని విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ వరికూటి ప్రతాప్, ఎంపీపీ కృష్ణకుమారి సుబ్బారావు, వైస్ ఎంపీపీలు కె.రాజానాయన, ఎక్స్ అఫిషియో ఎంపీటీసీ ఖాలీషా మస్తాన్ వలి, వైఎస్సార్ సీపీ మండల అధ్యక్షుడు ఎం.నాగ వల్లేశ్వరరావు, సర్పంచ్ పేరం కృష్ణ, ఉప సర్పంచ్ ముప్పా బాబూరావు, తహసీల్దార్ దాసరి సుధ, ఈఓపీఆర్డీ బీపీ సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

గ్రామాల అభివృద్ధికి ప్రాధాన్యం



ముష్టికుంట్లలో పథకాలను వివరిస్తున్న ఎమ్మెల్యే రక్షణనిధి

ముష్టికుంట్ల(తిరువూరు): గ్రామీణ ప్రాంతాల్లో అభివృద్ధి కార్యక్రమాలకు ప్రభుత్వం నిధులు మంజూరు చేస్తోందని ఎమ్మెల్యే కె.రక్షణనిధి అన్నారు. మండలంలోని ముష్టికుంట్లలో రెండవరోజు గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని గురువారం నిర్వహించారు. గ్రామంలో సంక్షేమ పథకాల లబ్ధిదారుల్ని కలిసి ఆయా పథకాల ద్వారా చేకూరిన ప్రయోజనాలను వివరించారు. ఎంపీపీ గద్దల భారతి, ఏఎంసీ చైర్మన్ శీలం నాగనర్సిరెడ్డి, జెడ్పీటీసీ సభ్యుడు యరమల రామచంద్రారెడ్డి, నాయకులు ఏసు, బాబు, జెట్టి రాంబాబు, సురేష్, శివయ్య, అంజయ్య పాల్గొన్నారు.

కనులవిందుగా నందా దీపోత్సవం

గంపలగూడెం: గంపలగూడెం షిరిడి సాయిబాబా ధ్యాన నిలయంలో పౌర్ణమి సందర్భంగా నందా దీపోత్సవం గురువారం కనులవిందుగా నిర్వహించారు. భక్తులు బాబా విగ్రహాన్ని పల్లకిలో ఉంచి, నందా దీపాలతో ఆలయం చుట్టూ ప్రదక్షిణలు గావించారు. అనంతరం బాబా మూలవిరాట్‌కు ప్రత్యేక హారతి ఇచ్చి భజన కార్యక్రమం జరిపారు.

స్వయం ఉపాధితో ఆర్థికాభివృద్ధి

కొండపల్లి(ఇబ్రహీంపట్నం): మహిళలు స్వయం ఉపాధితో ఆర్థికాభివృద్ధి సాధించాలని గ్లోబల్ గాస్పెల్ అవుట్‌రీజ్ ట్రస్ట్ మినిస్ట్రీస్ చైర్మన్ సీహెచ్ అబ్రహాం అన్నారు. మినిస్ట్రీస్ చర్చిలో మహిళలకు మూడు నెలల శిక్షణ శిబిరం గురువారంతో ముగిసింది. సర్టిఫికెట్లు పంపిణీ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ.. కుట్టుశిక్షణ స్వయం ఉపాధికి దోహదపడుతుందన్నారు. ఆర్థిక స్వావలంబనతోనే అభివృద్ధి సాధ్యమన్నారు. రెండో విడత కుట్టు శిక్షణ త్వరలో ప్రారంభిస్తామని చెప్పారు. 30 మంది మహిళలకు ధ్రువీకరణ పత్రాలు అందజేశారు. ట్రస్ట్ కార్యదర్శి సీహెచ్ ఐజాక్ వ్యాట్స్, ట్రెజరర్ సీహెచ్ మేరీ పుష్పలత పాల్గొన్నారు.

గంగానమ్మ తల్లికి సారె సమర్పణ

నూజివీడు: లోక కల్యాణార్థం పట్టణంలోని లలితా తరుణి మండలి ఆధ్వర్యంలో స్థానిక పెద్ద గాంధీబొమ్మ సమీపంలోని గంగానమ్మ తల్లికి గురువారం సారె సమర్పించారు. తరుణీమండలి సభ్యులు మాట్లాడుతూ ప్రజలందరూ ఆరోగ్యంగా, సుఖశాంతులతో జీవించాలని వేడుకొంటూ శైవక్షేత్రం పీఠాధిపతి శివస్వామి సూచనల మేరకు అమ్మవారికి సారెను సమర్పించామన్నారు.

కాలుష్యం నివారణకు చర్యలు

కొండపల్లి(ఇబ్రహీంపట్నం): షాబూఖారీ దర్గా ప్రాంతంలో కాలుష్యం నివారణ చర్యలు చేపడతామని ఎన్టీటీపీఎస్ అధికారులు తెలిపారు. దర్గా ప్రాంతాన్ని ఎన్టీటీపీఎస్ ఎన్విరాన్‌మెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ బాబురావు, అధికారులు గురువారం పరిశీలించారు. సంస్థ నుంచి వెదజల్లుతున్న కాలుష్యం కారణంగా భక్తులు పడుతున్న ఇబ్బందులు మసీదు మత గురువు మహ్మద్ ఆల్తాఫ్ రజా వారికి వివరించారు. శ్వాసకోశ వ్యాధులు వస్తున్నా యని తెలిపారు. దర్గా సిబ్బందికి హెల్త్‌కార్డులు ఇవ్వాలని, మొక్కలు పెంచి వాటిని సంరక్షించాలని సూచించారు. సమస్యలను ఉన్నతాధికారుల దృష్టికి తీసుకువెళ్లి పరిష్కారానికి కృషి చేస్తామన్నారు.

అరసం రాష్ట్ర కార్యవర్గసభ్యుడిగా రఘునందన్

తిరువూరు: తిరువూరు రచయితల సంఘ ప్రధాన కార్యదర్శి రేపాక రఘునందన్ ఏపీ అభ్యుదయ రచయితల సంఘ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడిగా ఎన్నికయ్యారు. బుధవారం సాయంత్రం విజయవాడలో జరిగిన అరసం సర్వసభ్య సమావేశంలో ఈ ఎన్నిక జరిగింది. రఘునందన్‌ను పలువురు రచయితలు అభినందించారు.

వస్త్రాలు, సరుకుల పంపిణీ

ఇబ్రహీంపట్నం: రంజాన్ మాసాన్ని పురస్కరించుకుని ఇబ్రహీంపట్నంకు చెందిన ప్రముఖ డాక్టర్ మహ్మద్ అజ్మతుల్లా బేగ్ పేదలకు నిత్యావసరాలు, వస్త్రాలు గురువారం పంపిణీ చేశారు. కొన్నేళ్లుగా తమ కుటుంబం ఆధ్వర్యంలో రంజాన్ సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నామన్నారు. కార్యక్రమంలో ఆయన సతీమణి అఫసానా బేగ్ పాల్గొన్నారు.

గరుడ వాహనంపై ఊరేగిన వెంకటేశ్వరస్వామి

ఆగిరిపల్లి: శోభనాచల వ్యాఘ్రలక్ష్మీ నరసింహా స్వామివారికి చైత్ర పౌర్ణమి సందర్భంగా గరుడ వాహనంపై గురువారం రాత్రి గ్రామోత్సవం నిర్వహించారు. స్థానిక శోభనాపురం రోడ్డులోని స్వామివారి వెంకటాచల మండపంలో శ్రీభూదేవి సమేత వెంకటేశ్వరస్వామి వార్షిక కల్యాణ మహోత్సవాన్ని కనులపండువగా ఆలయ అర్చకులు వేదాంతం శేషుబాబు నిర్వహించారు. ఉభయ దాతలుగా వలివేటి శ్రీనివాసరావు దంపతులు, వలివేటి శ్రీధర్ దంపతులు వ్యవహరించారు. ఆలయ ఈఓ భవాని పర్యవేక్షించారు.

హైందవ సంఘం ఆధ్వర్యంలో బైక్ ర్యాలీ

గంపలగూడెం: హనుమన్ జన్మదినోత్సవం సందర్భంగా హైందవ సంఘాల ఆధ్వర్యంలో గురువారం బైక్ ర్యాలీ నిర్వహించారు. గంపలగూడెం షిరిడి సాయి ధ్యాన నిలయం నుంచి ప్రారంభమైన ర్యాలీ మేడూరు శ్రీ వీరాంజనేయస్వామి ఆలయం వరకు ఐదు కిలోమీటర్ల పొడవున సాగింది. అనంతరం స్వామి వారికి ప్రత్యేక పూజలు జరిపారు. అన్నవరపు క్రాంతికుమార్, చారుగుండ్ల హనుమంతరావు, కొత్తగుండ్ల పుల్లారావు, కొదుమరి సూర్య ప్రకాష్, నేరళ్ల యుగంధర్, చిన్నంశెట్టి క్రిష్ణ, మాగంటి వెంకటకృష్ణ, పసుపులేటి వాసు, మనోజ్, కొల్లా ప్రవీణ్, కొత్తగుండ్ల రవి ప్రకాష్, నేరళ్ల భరత్‌కుమార్, గోపాలకృష్ణ, రాము పాల్గొన్నారు.

వైభవంగా మారెమ్మ అమ్మవారి తిరునాళ్ల

పుట్రేల(విస్సన్నపేట): మండలంలోని పుట్రేల గ్రా మంలో ఉన్న మారెమ్మ అమ్మవారి దేవస్థానంలో అమ్మవారి వార్షిక తిరునాళ్ల మహోత్సవం గురువారం వైభవంగా ప్రారంభమైంది. ఆలయ ధర్మకర్తల మండలి చైర్మన్ కోటగిరి వెంకటసత్యశేష సునీల్ కుమార్ దంపతులు ప్రత్యేక పూజలు నిర్వ హించారు. సాయంత్రం గ్రామోత్సవం నిర్వహించామని ఆలయ ఈఓ సీతారామయ్య తెలిపారు.

ఘనంగా అమ్మవార్ల గ్రామోత్సవం

కనుమూరు(గంపలగూడెం): మండలంలోని కనుమూరులో గ్రామదేవతలు అంకమ్మ, మహాలక్ష్మమ్మల గ్రామోత్సవం గురువారం రాత్రి వైభవంగా నిర్వహించారు. ఈ నెల 8వ తేదీన అమ్మవారి జాతర, తిరునాళ్ల నేపథ్యంలో గ్రామోత్సవం జరిపారు.

హీల్ విద్యార్థులకు అన్నదానం

ఆగిరిపల్లి: మండలంలోని తోటపల్లిలోని హీల్ ప్యారడైజ్‌లో అనాథ బాలలకు ఆగిరిపల్లికి చెందిన ఆర్యవైశ్య ప్రముఖులు మడుపల్లి గోపాలకృష్ణకుమార్ గురువారం అన్నదానం చేశారు. తన భార్య జ్ఞాపకార్థం ఏటా సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్టు గోపాలకృష్ణకుమార్ తెలిపారు.

ట్రిపుల్ ఐటీలో పారిశుద్ధ్య కార్మికుడి మృతి

నూజివీడు: స్థానిక ట్రిపుల్ ఐటీలో పారిశుద్ధ్య కార్మికుడు ముళ్లపూడి ప్రసాద్ (30) గురువారం మృతిచెందాడు. ప్రసాద్ ట్రిపుల్‌ఐటీలోని సీవేజ్ ట్రీట్‌మెంట్ ప్లాంట్‌కు సంబంధించిన విధులు నిర్వహిస్తాడు. అతనితో పాటు మరో ముగ్గురు కలిసి సాయంత్రం 4 గంటల సమయంలో డ్రెయినేజీ క్లీన్ చేసి కూర్చొని మంచినీళ్లు తాగుతుండగా ప్రసాద్ ఒక్కసారిగా కిందపడిపోయాడు. అతనిని వెంటనే తోటి కార్మికులు అంబులెన్స్‌లో ట్రిపుల్ ఐటీ లోపలే ఉన్న ఆస్పత్రికి తరలించారు. అక్కడ పరీక్షించిన వైద్యులు మృతిచెందినట్లు తెలిపారు. ప్రసాద్‌కు ఇద్దరు కుమార్తెలు, ఒక కుమారుడు ఉన్నారు. సీఐ ఎంవీవీఎస్ఎన్ మూర్తి, డీఎస్పీ ఈడే అశోక్‌కుమార్‌గౌడ్‌లు ఘటన స్థలానికి చేరుకొని పరిశీలించారు. సీఐ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

మామిడి రైతులను ఆదుకోవాలి

నూజివీడు: ఇటీవల కురిసిన అకాల వర్షాల వల్ల మామిడి రైతులు తీవ్ర నష్టాలకు గురయ్యారని, వారిని ప్రభుత్వం వెంటనే ఆదుకోవాలని ఏపీ రైతు సంఘం కార్యదర్శి పి.జమలయ్య డిమాండ్ చేశారు. మామిడి రైతులు దెబ్బతిన్న నేపథ్యంలో వారిని ఆదుకోవాలని కోరుతూ స్థానిక సబ్‌కలెక్టర్ ఆదర్శ్ రాజేంద్రన్‌కు గురువారం వినతి పత్రం అందజేశారు. ఏఐటీయూసీ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ చలసాని వెంకట రామారావు, నేతలు రాయంకుల లక్ష్మణరావు, బత్తుల వెంకటేశ్వరరావు, చాట్ల పుల్లారావు, బొమ్మారెడ్డి రమేష్‌రెడ్డి, బి.రంగా, బి.జయత్రి, జె.భాగ్యలక్ష్మి పాల్గొన్నారు.

దివ్యాంగులను అందరూ ఆదరించాలి

ముసునూరు: దివ్యాంగ బాలలను అందరూ ఆదరించి, అక్కున చేర్చుకోవాలని హెచ్ఎం హన్నామణి అన్నారు. సమగ్ర శిక్షా అభియాన్ ముసునూరు విభాగం ఆధ్వర్యంలో గురువారం దివ్యాంగ బాలల తల్లిదండ్రులకు అవగాహన సదస్సు నిర్వహించి, ఉపకరణాలు అందజేశారు. ఫిజియో థెరపిస్ట్ జి.ప్రశాంతి దివ్యాంగ బాలలకు ఫిజియో అభ్యసనాలు నిర్వహించారు. ఐఈఆర్ టీచర్లు ఎంవీ లక్ష్మీనారాయణరావు, జె.నాగమల్లేశ్వరి, తల్లిదండ్రులు ఉన్నారు.

సంపద సృష్టి కేంద్రాన్ని ఉపయోగించాలి

నూజివీడు: గ్రామాల్లోని సంపద సృష్టి కేంద్రాలను కచ్చితంగా ఉపయోగించాలని, చెత్తనంతా ఆ కేంద్రాలకు తరలించి గ్రామాలు పరిశుభ్రంగా ఉండేలా చూడాలని ఏలూరు జిల్లా డీపీఓ జి.మల్లికార్జునరావు ఆదేశించారు. సుంకొల్లులోని సంపద సృష్టి కేంద్రాన్ని, గ్రామ సచివాలయాన్ని ఆయన ఆకస్మికంగా సందర్శించారు. విధి నిర్వహణలో అలసత్వం వహిస్తే చర్యలు తప్పవన్నారు. సర్పంచ్ దుడ్డు నాగమల్లేశ్వరరావు, ఈఓపీఆర్డీ టి.సరస్వతి పాల్గొన్నారు.